సూర్య
నేటి దినపత్రిక
18వ వసంతంలోకి
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
గురువారం | 13 ఫిబ్రవరి 2025 | పేజీలు 8



# తిరుమలలో వైభవంగా మాఘ పౌర్ణమి గరుడ సేవ

తిరుమల శ్రీవారి ఆలయంలో బుధవారం సాయంత్రం మాఘ మాస పౌర్ణమి గరుడసేవ వైభవంగా జరిగింది. సర్వాలంకార భూషితుడైన శ్రీమలయప్ప స్వామివారు గరుడునిపై తిరుమాడ వీధులలో విహరించారు.

8లో

# జిల్లా కేంద్రంలో.. స్క్రాప్ మాఫియా డాన్



- ప్రభుత్వం పోయిన పెత్తనం నాదే అంటూ కోట్ల రూపాయల అవినీతి దందా
- ఒకే ఆన్‌లైన్ జీఎస్టీతో వేలాది టన్నుల స్క్రాప్ తరలింపు
- కోట్ల రూపాయలకు పడగలెత్తిన ఓ వైసీపీ డాన్
- నగర నడి బొడ్డులో అనధికార బినామీ స్క్రాప్ గోడౌన్
- ప్రభుత్వ ఆదాయానికి గండి
- నిమ్మకు నీరెత్తినట్లు సంబంధిత శాఖ అధికారులు
- వైసీపీ నాయకుడి దందాను అడ్డుకునే వారెవరు ?

"ప్రపంచ వ్యాప్తంగా ఎన్ని రకాల వ్యాపారాలు ఉన్నాయో అదే స్థాయిలో ఆ వ్యాపారాలకు సంబంధించి బినామీ వ్యాపారాలలో వివిధ రకాల మాఫియాలు దిగి అనధికార వ్యాపారాల రూపంలో చేస్తూ ప్రభుత్వ ఖజానాకు గండి పెడుతూ మాఫియా రూపంలో కోట్ల రూపాయలను అప్పనంగా దోచుకుని తింటూ కోట్ల రూపాయలకు వారసులవుతున్నారు. అంతేకాకుండా ఏ రూపంలోనైనా డబ్బులు సంపాదించాలన్న ఒకే ఒక్క లక్ష్యాన్ని నిర్దేశించుకుని అందిన గాడికి అన్ని రకాలుగా దోచుకు తింటున్నారు. మాఫియా అంటే కేవలం దేశస్థాయి రాష్ట్రస్థాయిలో అనుకుంటే పొరపాటే మాఫియా ప్రస్తుతం అన్ని రకాల వ్యాపారంలలో రంగ ప్రవేశం చేసి ప్రభుత్వ ధనాన్ని, ప్రజాధనాన్ని కొల్లగొట్టి తింటున్నారు అనడంలో ఎలాంటి సందేహం లేదు."

**చిత్తూర్‌బ్యూరో, మేజర్‌న్యూస్:** ఈ కోవలోని రాష్ట్రవ్యాప్తంగా స్క్రాప్ మాఫియా కూడా ఒకటిగా మారింది స్క్రాప్ మాఫియా అంటే వివిధ రకాల ఇనుప, అల్యూమినియం, కాపర్, ప్లాస్టిక్ తదితర పాత వస్తువులను గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు అధికారకంగా, అనధికారికంగా కొనుగోలు చేసి వాటిని గుట్టుచప్పుడు కాకుండా ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అప్పనంగా ఇతర రాష్ట్రాలకు తరలిస్తూ కోట్ల రూపాయలను అర్జించడం ఈ మాఫియా చేస్తు న్న వ్యాపారం. గత ప్రభుత్వ హయాంలో ఈ వ్యాపారాన్ని చిత్తూరు జిల్లా కేంద్రమైన చిత్తూరు నుండి కొంతమంది వైసిపి నాయకులు మాఫియాగా ఏర్పడి భారీ స్థాయిలో చేస్తూ కోట్ల రూపాయలు దోచుకు తిన్నారన్న ఆరోపణలు గుప్పమన్నాయి. గత ప్రభుత్వంలో ఈ వైసీపీకి చెందిన నాయకులు ఎలాంటి అనుమతులు పొందకుండా వారి ఇష్టానుసారం మాఫియాగా ఏర్పడి ఈ వ్యాపారాన్ని చేసి ప్రభుత్వ ఆదాయానికి కోట్ల రూపాయల్లో గండిపెట్టారు. అందులో చిత్తూరుకు చెందిన ఓ వైసిపి మైనారిటీ నాయకుడు ఈ

మిగతా 2లో

# కపిలేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల పరిశీలన



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** కపిలేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 19 నుండి 28 వరకు జరుగనున్న నేపథ్యంలో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను టీటీడీ జేఈఓ వి.వీరబ్రహ్మం బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జేఈఓ మాట్లాడుతూ స్వామివారి బ్రహ్మోత్సవాలకు ముందు ఫిబ్రవరి 15న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగనుందని అందుకు తగ్గట్లు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఫిబ్రవరి 19– 28 వరకు శ్రీకపిలేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు, ఫిబ్రవరి 26న మహాశివరాత్రి జరుగనున్న సందర్భంగా ఆలయంలో పుష్కరిణిని పరిశుభ్రంగా ఉంచాలని, ఆకర్షణీయంగా పెయింటింగ్, రంగోళీలు, స్వామివారి వాహనాలమరమ్మత్తులు, పెయింటింగ్, విద్యుత్ కాంతులు, ఫ్లెక్సీలు, పటిష్టంగా క్యూలైన్లు, తిరుపతి నగరంలోని ప్రధాన కూడళ్లలో ఆర్చ్‌లు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు వేసవి నేపథ్యంలో చలువ పందిళ్లు, తాగునీరు, అన్నప్రసాదాలు అందించేందుకు వీలుగా ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. పెండింగ్ పనులు

మిగతా 2లో

# వైభవంగా త్రిశూల స్నానం



5లో

# వేడుకగా శ్రీరామ కృష్ణ తీర్థ ముక్కోటి



# జిల్లా కేంద్రంలో స్క్రాప్ మాఫియా డాన్

(మొదటిపేజీ తరువాయి)

మాఫియాతో చేతులు కలిపి తన వాటాగా కోట్ల రూపాయలను పెట్టుబడిగా పెట్టి ఆ పెట్టు బడికిగాను తన అను చరులతో ఈ స్క్రాప్ వ్యాపారాన్ని చిత్తూరు నుండి రాష్ట్ర స్థాయి వరకు విస్తరించి మన రాష్ట్రంలోనే కాకుండా ఇతర రాష్ట్రాల్లో కూడా కోట్ల రూపాయలు అవినీతి రూపంలో సంపాదించాడని తెలిసింది. రకాల బినామి స్క్రాప్ డీలర్ల పేరుతో గోడౌన్లను ఏర్పాటు చేసి ప్రభుత్వానికి జీఎస్టీ రూపంలో కట్టవలసిన నగదును కూడా కట్టకుండా అప్పటి తమ అధికార బలాన్ని ఉపయోగించి వందల కోట్లను పోగు చేసుకున్నాడు. అంతే కాకుండా జీఎస్టీని కట్టాలని సంబంధిత శాఖ అధికారులు ఒత్తిడి చేస్తే తు తుమాత్రంగా ఆన్లైన్ ద్వారా ఒక్క జీఎస్టి బిల్లును చెల్లించి అదే జీఎస్టి బిల్లును నకిలీగా మార్చుకొని చిత్తూరు జిల్లా కేంద్రంలో గల సుమారు 17 స్క్రాప్ డీలర్ల పేరుతో ఇక్కడి నుండి స్క్రాప్ ను కొనుగోలు చేసి తమిళనాడు ,కర్ణాటక, ముంబై వంటి మహానగరాలకు తరలించేవాడని కూడా తెలిసింది. ఆ సమయంలోనే జిల్లా కేంద్రంలోని 17 స్క్రాప్ డీలర్ల పై నిగా ఉంచిన సంబంధిత శాఖ 10 స్క్రాప్ దుకాణాలను రద్దు చేయడంతో అధికార బలంతో మిగిలిన ఏడు డీలర్ల పేరుతో నేటికీ స్క్రాప్ మాఫియా ద్వారా స్క్రాప్‌ను తరలిస్తూ ఉన్నాడని వార్తలు వినిపిస్తున్నాయి. ఇతనికి తోడు నగరంలో స్థానిక పాక బస్టాండు సమీపంలోని ప్రముఖ ఓ జిరాక్స్ సెంటర్ యాజమాని కూడా స్క్రాప్ మాఫియాలో సుమారు 50 లక్షల రూపాయల పెట్టుబడి పెట్టి ఆ వైసిపికి చెందిన స్క్రాఫ్ మాఫియా డాన్ కు సహకరించి అతను కూడా ఈ మాఫియాలో ఒక లీడర్‌గా ఎదిగాడు. అలాగే వీరికి తోడు మరో మైనారిటీకి చెందిన వైసిపి చోటా నాయకుడు సైతం తన వాటాగా లక్షల రూపాయలను ఈ వైసీపీ డాన్ కు అందించి తన వంతు అనధికార ఇప్పటికీ తీసుకుంటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. చిత్తూరులో ఎవరు స్క్రాప్ డీలర్లు తమ స్క్రాఫ్‌ను తరలించిన ఈ వైసీపీ డాన్ పేరుతో జీఎస్టీ రూపంలో లక్షల రూపాయలు నగదు తీసుకుంటున్నాడు. గత ప్రభుత్వం హయాంలో అయితే ఇతని ఆగడాలు ఏ విధంగా జరిగాయో అధికారం కోల్పోయి న తర్వాత కూడా అదే స్థాయిలో ఇంకా ఒక మెట్టు అధికంగా ఈ వ్యాపారాన్ని క్రాఫ్ట్ మాఫియా ద్వారా నేటికీ చిత్తూరును స్థావరంగా చేసుకుని దర్జాగా సంపాదిస్తున్న సంబంధిత శాఖ అధికారులు ఇతనిపై ఏమాత్రం చర్యలకు ఉపక్రమించకపోవడం వెనక పలు అను మానాలకు తావిస్తోంది. గతంలో ఇతనిపై ఆరోపణలు రావడంతో అతనికి సహకరించిన ఆ శాఖలోని కొంతమంది అధికారులను ప్రభుత్వం సస్పెండ్ కూడా చేయడం జరిగిందని తెలిసింది. అయితే అదే రీతిలో ప్రతిపక్షంలో ఉన్నా ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో సైతం అతగాడుదర్జాగా ఈ వ్యాపారం చేస్తున్నాడంటే అతనికి అధికార యంత్రాంగం పరోక్షంగా సహాయ సహకారాలు అందిస్తున్నారని అను మానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. చిత్తూరు స్టేట్ జీఎస్టీ కార్యాల యంలో ప్రస్తుతం పని చేస్తున్న ఓ ఏసిటిఓ స్థాయి అధికారి ఇతనికి నేటికీ పక్క బలంగా ఉంటున్నాడని తెలియవచ్చింది. అలాగే సాధార ణంగా స్క్రాప్ డీలర్లు తమ కొనుగోలు చేసిన, పొందిన స్క్రాప్ ను తరలించేందుకు 10 నుండి 12 టన్నులు తరలించే ఈచర్ వాహనాల ను, 10 నుండి 20 టన్నులు తరలించాలంటే పది చక్రాల వాహనాల ద్వారా తరలించాల్సి ఉంటుంది. చిన్న వాహనం లో వెళ్లే స్క్రాప్ కు సంబంధించి ప్రభుత్వానికి జీఎస్టీ రూపంలో సుమారు లక్ష రూపా యల నుండి 1,50,000 వరకు ఆన్లైన్లో చెల్లించవలసి ఉంటుంది. అలాగే పెద్ద వాహనాల్లో తరలించాలంటే దానికి కూడా జీఎస్టి రూపంలో రెండు లక్షల నుండి మూడు లక్షల వరకు చెల్లించాలి. అయితే ఈ మాఫియా గతంలో ఆన్లైన్ ద్వారా పొందిన జీఎస్టీ బిల్లు ద్వారా నేటికీ అధికారుల కళ్ళుగప్పి తరలిస్తున్నారని ఆరోపణలు నేటికీ బలంగా వినిపిస్తున్నాయి. ఈచర్ వాహనాల ద్వారా తరలించే స్క్రాప్ ను ఇతర రాష్ట్రాల్లో ఐదు లక్షల నుండి 10 లక్షల వరకు అమ్ముకోవడం పెద్ద వాహనాల ద్వారా వెళ్లే స్క్రాప్ కు సంబంధించి 20 లక్షల రూపాయలు నుండి 40 లక్షల రూపాయలు వరకు విక్రయిస్తూ ప్రభుత్వానికి కట్టవలసిన జీఎస్టీని నేటికీ ఎగనామం పెడుతున్నారని కూడా కొంతమంది కూటమి ప్రభుత్వానికి చెందిన నాయకులు ఆరోపిస్తు న్నారు. ఈ స్క్రాప్ మాఫియా డాన్ చిత్తూరు నగరంలోని స్థానిక ఎస్టేట్ నందు బినామీ పేరుతో ఓ గోడౌన్‌ను అద్దె తీసుకొని దాని ద్వారా అనధికార స్క్రాప్ వ్యాపారాలను చేస్తున్నాడని తెలుస్తోంది. ఇతనిపై ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు నిఘా ఉంచి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.





# కంట ఉదయ్ కుమార్ జన్మదిన వేడుకలు

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం వైయస్సార్ సర్కిల్ వద్ద శ్రీకాళహస్తి నియోజకవర్గ కాపు సంఘ అధ్యక్షులు గరికపాటి చంద్ర ఆధ్వర్యంలో మాజీ కౌన్సిలర్, దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి సభ్యులు కంట ఉదయ్ కుమార్ జన్మదిన వేడుకలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొన్నారు. అనంతరం జన్మదిన కేకును కట్ చేసి పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ మాజీ కౌన్సిలర్ దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి సభ్యులు కంట ఉదయ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు గరికపాటి చంద్ర ను అభినందించారు. న్యాయవాది మాజీ కౌన్సిలర్ దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి సభ్యులు కంట ఉదయ్ కుమార్ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ నిండు నూరేళ్లుగా ఉండాలని తల్లి జ్ఞాన ప్రసూనాంబికా దేవి సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల చల్లని దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ బలిజ అధ్యక్షులు ఉప్పు కిష్టయ్య, కొల్లూరు హరినాథ్ నాయుడు, గిరి ప్రసాద్ గౌడ్, పాలమంగళం రవి, ఆవుల శ్రీనివాసులు, సుందరిష్, జాజాల వేణులు పాల్గొన్నారు.




## కపిలేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల పరిశీలన

(మొదటిపేజీ తరువాయి)

ఉంటే తక్షణలు అనుమతులు తీసుకుని భక్తులకు సౌకర్యవంతంగా ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. అంతకుముందు పుష్కరిణి క్లీనింగ్‌ను, క్యూలైన్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి అర్చకులు, డిప్యూటీ ఈవో దేవేంద్రబాబు, ఏఈఓ కె. సుబ్బరాజు, సూపరింటెండెంట్ కె.పి.చంద్రశేఖర్, డిఈ మల్లయ్య, సీనియర్ అసిస్టెంట్ శ్రీ దాము, టెంపుల్ ఇన్స్పెక్టర్ ఎ.రవికుమార్ పాల్గొన్నారు.

## అబాకస్ మ్యాథమెటిక్స్ టెస్టులో స్టేట్ ర్యాంక్



**పలమనేరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని బ్రహ్మర్షి హై స్కూల్‌లో జల్లిపేట గ్రామానికి చెందిన దేవేంద్ర కుమారుడు చరణ్ 8వ తరగతి చదువుతున్నాడు. విజయవాడలో జరిగిన అబాకస్ స్టేట్ లెవెల్‌లో సెలెక్ట్ అయ్యాడు. ఈ అబ్బాయి మ్యాథమెటిక్స్‌లో స్టేట్ ర్యాంకును సాధించడం పట్ల బ్రహ్మర్షి హై స్కూల్ ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు అబ్బాయి తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.

## వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులుగా ప్రకాష్



**గుడిపాల, మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులుగా రాసన పల్లి గ్రామానికి చెందిన ప్రకాష్ నియమించినట్లు జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రకాష్ మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి బాధ్యతలు ఇచ్చినందుకు జిల్లా అధ్యక్షులకు అలాగే విజయానంద రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. పార్టీలో విభేదాలు ఉన్న వాటిని చక్కదిద్ది అందరిని సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శ నిర్వాహక కార్యదర్శి రజినీకాంత్, సీనియర్ నాయకులు మధు రెడ్డి, మధు రాయల్ లతో పాటు పలువురు అభినందనలు తెలిపారు.

## నేషనల్ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి



**పలమనేరు, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆదేశాలమేరకు పలమనేరు కోర్టులో మర్చి 8వ తేదిన జరగబోవు నేషనల్ లోక్ అదాలత్ గూర్చి చిత్తూరు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రటరీ భారతి పలమనేరు సీనియర్ సివిల్ జడ్జి ఆదినారాయణ జూనియర్ సివిల్ జడ్జి లిఖిత సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా సెక్రటరీ భారతి మాట్లాడుతూ... కోర్టులో పెండింగ్‌లో ఉన్న అన్ని క్రిమినల్ సివిల్ కేసులను రాజిమార్గంలో పరిస్కారం చేయాలనీ న్యాయవాదులను పోలీస్ అధికారులను బ్యాంకు అధికారులను కోరారు. ఈ సమావేశంలో పలమనేరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ లక్ష్మీపతి, సీనియర్ అడ్వకేట్స్, ఎపిపి విష్ణువర్ధన్ రెడ్డి,గంగవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ ప్రసాద్, పలమనేరు అర్బన్ ఎస్ఐ స్వర్ణ తేజ, బ్యాంకు మేనేజర్లు న్యాయవాదులు బర్కత్, పరమశివప్ప, పోలీస్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛాంధ్ర కార్యక్రమం



**పలమనేరు, మేజర్‌న్యూస్:** పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో పలమనేరు మున్సిపాలిటీ పాతపేటలో జరిగిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమమునకు సంబంధించి తడి చెత్త పొడి చెత్త కార్యక్రమంలో భాగంగా పలమనేరు మున్సిపల్ కమిషనర్, రమణా రెడ్డి, మేనేజర్ మొహిద్దిన్, సిఎంఎం బాబా, సిటీ మిషన్ మేనేజర్ మెప్మా సీఈవోలు ఆర్పీలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. తడి చెత్త పొడి చెత్త వేరు చేయడం ముఖ్య ఉద్దేశం పొడి వ్యర్థాలను సులభముగా రీ సైక్లింగ్ చేయడం తడి వ్యర్థాలను కంపోస్టుగా ఉపయోగించడం దీని ఉద్దేశం వ్యర్థాలను వేరు చేసేటప్పుడు భూమిలో పడే వ్యర్థాల పరిమా ణం గణనీయంగా తగ్గుతుంది. ఆ ఫలితంగా గాలి, నీరు కాలుష్యం తగ్గుతుందన్నారు. ముఖ్యంగా వ్యర్థాల విభజన వ్యర్థాల రకం అత్యంత సరైన చికిత్స ప్రక్రియలను వర్తింప చేయ డానికి సులభతరం చేస్తుందన్నారు. దీనివలన ఆరోగ్య సమస్యలు తగ్గుతాయన్నారు. వ్యర్థాల ద్వారా తయారుచేసిన కంపోస్టు ఎరువులను పెరటి మొక్కలకు వాడుకోవచ్చునన్నారు. అదనంగా మిగిలిన ఎరువుతో అదనపు ఆదాయాన్ని పెంచుకోవచ్చునన్నారు. కావున పట్టణ ప్రజలు ముఖ్యంగా సంఘ సభ్యులందరూ ఇందులో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యలు పరిష్కరించడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం,రాష్ట్ర టిడిపి కార్యవర్గ కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబు, మండల టిడిపి అధ్యక్షుడు భాష్యం విశ్వనాథ నాయుడు అన్నారు. బుధవారం బాలాజీ కళ్యాణ మండపంలో టిడిపి మండల సర్వసభ్య సమావేశం పార్టీ అధ్యక్షులు విశ్వనాథ నాయుడు ఆధ్వర్యంలో జరిగింది. మొదటగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి పూజా కార్యక్రమం నిర్వహించారు.

## నిరాశ్రయుల వసతిగృహంలో అన్నదానం

**గూడూరు మేజర్‌న్యూస్:** గూడూరు పట్టణంలోని గమళ్లపాలెంలో మై ఫ్రెండ్స్ అసోసియేషన్, మెప్మా, మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరాశ్రయుల వసతి గృహంలో అన్నదానం నిర్వహించారు. బుధవారం జీపీఎండబ్ల్యూఏ ఆర్గనైజింగ్ సెక్రటరీ, భవానీ ప్రసాద్ తిరుమలశెట్టి జన్మదిన వేడుకల సందర్భంగా ఆశ్రమంలోని నిరాశ్రయులకు భోజనం, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు ప్రింట్ మీడియా అసోసియేషన్ బాధ్యులు బాబూ మోహన్‌దాస్, జమాలుల్లా, పరుచూరు బాలకృష్ణ, కార్యనిర్వాహక కార్యదర్శి గుమ్మడి అనిల్ కుమార్ (నాని), సభ్యులు మంగల్పూర్ శ్రీనివాసులు, చింతంశెట్టి ప్రసాద్, చిట్టేటి నిరంజన్, వెంకటేష్ పాల్గొన్నారు.



## పురపాలక సిబ్బంది అలక్ష్యం

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** గూడూరు పట్టణ పరిధిలో పోటుపాళెం రహదారి పక్కన గేదె దూడ అల్లాడుతన్నా పురపాలక సంఘం సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. నాలుగు రోజులుగా గేదె దూడ వాహనం ఢీకొని రహదారి పక్కన పడి పోయినట్లు తెలియచేశారు. దీనిపై స్థానికులు పురపాలక సంఘం అధికారులకు తెలిపినా పట్టించుకోలేదని పేర్కొంటున్నారు. గేదె దూడ యజమానులు ఎవ్వరో తెలియక పురపాలక సంఘం అధికారికి తెలిపినట్లు పేర్కొంటున్నారు. ఇకనైనా పురపాలక సంఘం సిబ్బంది గేదె దూడకు వైద్య సమాయం అందించేందుకు చర్యలు తీసుకోవల్సి ఉంది.



## పేదలకు అన్నదానం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం బీసీ శ్రేణులు కోదండ కుటుంబ సభ్యులు బుధవారం జ్ఞాన ప్రసూన అమ్ములు రెండోవర్ధంతి సందర్భంగా ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఆలయ సమీపంలోని సూపర్ బజార్ కూడలి వద్ద ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. కుటుంబ సభ్యులు అమరా రెడ్డి, మధు, పవన్,మురళి, వాసు, చంద్ర, ధర్మారెడ్డి, ఆనంద్, బాలాజీ, ఈశ్వర, శరణ్, గిరి, శ్రీనివాసులు, లోకేష్, కుమార్‌లు పాల్గొని. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆలయ భక్తులకు, నిరుపేదలకు అల్పాహారం, అన్న ప్రసాదాలు పంపిణీ చేశారు.



## భక్తులకు విజ్ఞప్తి

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి దర్శనానికి టోకెన్లు, టికెట్లు పొందిన భక్తులు నిర్దేశించిన సమయానికి క్యూలైన్లలోకి ప్రవేశించాల్సిందిగా టీటీడీ విజ్ఞప్తి చేసింది. ఇదే విషయాన్ని పలుమార్లు ప్రచార, ప్రసార మాధ్యమాల ద్వారా భక్తులకు తెలియజేశాం. అయినప్పటికీ ఇటీవల కొంత మంది భక్తులు తమకు కేటాయించిన సమయానికి ముందే క్యూలైన్ల వద్దకు వెళ్లి క్యూలైన్లలోకి అనుమతించాలని సిబ్బందితో వాగ్వాదానికి దిగడమేకాకుండా, సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తున్నారు. ఇది సరైన పద్ధతి కాదని తెలియజేస్తున్నాం. శ్రీవారి దర్శన టోకెన్లు పొందిన భక్తులు వారికి కేటాయించిన సమయానికి మాత్రమే క్యూలైన్లలోకి ప్రవేశించాలని టిటిడి కోరుతోంది.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో పట్టుబడిన వారికి జరిమానా

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి పట్టణ పరిధిలో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తూ వాహనాలు నడిపిన డ్రైవర్లపై ట్రాఫిక్ పోలీసు వారు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను నమోదు చేసి 18 మంది ముద్దాయిలను 4వ అడిషనల్ జ్యూడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు తిరుపతి నందు హాజరు పరచగా జడ్జి గ్రంధి శ్రీనివాస్ ఒక్కొక్కరికి రూ.10,000చొప్పున మొత్తం 18 మందికి రూ.1,80,000లు జరిమానా తిరుపతి ట్రాఫిక్ పోలీసుల పనితీరును జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఐపీఎస్., అభినందించినారు. తిరుపతి నగర ప్రజలకు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండ పోలీస్ సిబ్బంది బాధ్యతతో విధులు నిర్వర్తించాలని సూచించారు.

## నియంత్రికపై స్తంబాలకు విద్యుత్ కాంతులు

### సూర్య కథనానికి స్పందన

**గూడూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలో ఎట్టకేలకు నియంత్రిక (డివైడర్)పై విద్యుత్ స్థంబాలు కళకళలాడుతున్నాయి. అంధకారంలో గూడూరు పట్టణం అంటూ నేటి దినపత్రిక సూర్యలో వచ్చిన కథనంతో పురపాలక సంఘం అధికారులు విద్యుదీకరణ చర్యలు చేపట్టారు. గూడూరులో వంతెన నుంచి ఆర్టీసి బస్టాండ్ వరకు మరమ్మతుకు గురైన విద్యుత్ దీపాలతోపాటు నూతన విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. అదేవిధంగా రెండవ పట్టణ పరిధిలోని కోర్టు సెంటర్‌లో గత 8నెలలు క్రితం లారీ డీకొని సెంట్రల్ లైటింగ్ స్తంభం పడిపోయింది. అప్పటి నుండి ఆ దిమ్మకు ఢీకొని చాలా ప్రమాదాలు సైతం చోటు చేసుకున్నాయి. ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ కూడ దీనిపై పురపాలక సంఘంఅధికారులకు తెలపడంతో సెంట్రల్ లైటింగ్ విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యేకి గూడూరు పట్టణ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేసారు.



## వృత్తి పనులు, ఫర్నిచర్ తయారీ రంగంలో 25 సంవత్సరాల నూతన ఆవిష్కరణలు

**తిరుపతి, మేజర్‌న్యూస్:** గ్రేటర్ నోయిడా, ఢిల్లీ NCR- 2025 మార్చి 6-9 తేదీలలో ఇండియాఉడ్-2025, అగ్రగామి వృత్తి పనులు, ఫర్నిచర్ తయారీ ప్రదర్శన, ఇండియా ఎక్స్‌పో మార్కెట్, సెంటర్ (IEML), గ్రేటర్ నోయిడా, ఢిల్లీ ఎన్‌సీఆర్‌లో జరుగుతుంది. Nuernberg Messe యొక్క ప్రపంచవ్యాప్త వృత్తి పనుల పోర్ట్‌ఫోలి యోలో భాగమైన ఈ ప్రత్యేకమైన మైల్‌స్టోన్ ఎడిషన్, ఇండియాను ఒక తయారీ శక్తిగా, వృత్తి పనులు, ఫర్నిచర్ రంగంలో ఒక ముఖ్య మైన ప్రపంచ నాయకుడిగా వెలుగు చూస్తున్న దిశగా ప్రతిబింబిస్తుంది.

**ఇండియాఉడ్ 25 సంవత్సరాల వారసత్వం:-** ప్రాదేశిక ప్రదర్శన నుండి ప్రపంచ వ్యాప్త ప్రభావం ఇండియాఉడ్ తన ప్రారంభం నుండి వృత్తి పనుల మరియు ఫర్నిచర్ తయారీ రంగాల విస్తరణలో కీలక పాత్ర పోషించింది. ప్రొడ్యూసర్లు, సరఫరాదారులు, సాంకేతిక నిపుణులు, వృత్తి పరిశ్రమ ప్రొఫెషనల్స్‌ని ఒక వేదికపై ఇస్తున్న ఈ ప్రదర్శన గత రెండు దశాబ్దాల్లో సాంకేతిక అభివృద్ధులు, సస్టైనబుల్ ప్రాక్టీసెస్, ప్రపంచ స్థాయి సహకారాలను పునరుద్ధరించింది. ప్రస్తుతం భారత్ ప్రపంచంలో మొదటి ఐదు ఫర్నిచర్ తయారీదారులలో ఒకటిగా ఉందని, ఫర్నిచర్ ఎగుమతుల సాదారణం 20శాతం పెరుగుతున్నట్లు సూచిస్తుంది. 2025లో భారతఫర్నిచర్ మార్కెట్ విలువ USD 25.75 బిలియన్ అని అంచనా వేయబడింది, 2030లో ఇది USD 37.18 బిలియన్ వరకు చేరుకోవచ్చు. 62% మగ్గింగ్ ఆధారిత ఫర్నిచర్ తయారీతో, ఈ రంగం ఆవిష్కరణ, సస్టైనబిలిటీతో మెరుగుపడుతోంది. ఇందులో చాలా భాగం ఇండియాఉడ్ అందించిన అవకాశాల వల్ల, అని సోనియా ప్రసార్, Nuernberg Messe India మేనేజింగ్ డైరెక్టర్ చెప్పారు.

**ఇండియా ఉడ్ 2025 యొక్క ప్రధాన ముఖ్యాంశాలు**

ఈ ప్రత్యేకమైన ఎడిషన్ ప్రదర్శనలో సాంకేతికత, ఉత్పత్తి ప్రారంభాలు, సాంకేతిక అవగాహన చర్చా వేదికలు ఉంటాయి.

**Surface in Motion (మార్చి5):** ఇది వృత్తి పనుల పూత సాంకేతికత, డిజైన్ ట్రెండ్స్‌లో ఆవిష్కరణలపై చర్చ జరపుతుంది. మగ్గింగ్ ఆధారిత పదార్థాల సౌందర్యం, కార్యకలాపాలు ప్రదర్శించబోతున్నాయి.

India Mattresstech Expo:- ఇది ఫర్నిచర్ తయారీకి అనుగుణంగా మంచం తయారీ, ఫాబ్రికేషన్ పరిజ్ఞానం, సాంకేతిక పరిజ్ఞానంపై చర్చలు జరపబడతాయి.

**Wood in Architecture & Design (మార్చి 7):** ఇది భవిష్యత్తులో మగ్గింగ్ యొక్క లభ్యత, సస్టైనబిలిటీ, దీనితో సంబంధించిన ఆర్కిటెక్చర్ మరియు డిజైన్‌లో నూతన మార్పులను పరిశీలిస్తుంది.

**భవిష్యత్తులో భారతదేశపు వృత్తి పనుల శక్తి:-** ఒక ప్రపంచ శక్తి అవతరించడం ఇండియాఉడ్ 2025 సాంకేతిక పరిజ్ఞానాలను, ఉత్పత్తుల ప్రదర్శనలను, ఆధునిక సాంకేతికతను ప్రపంచవ్యాప్తంగా ప్రదర్శించబోతుంది. 50,000 చ.మీ. ప్రదేశంలో 30 దేశాల నుండి 600కుపైగా ప్రముఖ బ్రాండ్లు ఈ ఈవెంట్‌లో భాగస్వామ్యులు అవుతాయి. NuernbergMesse India గ్రూప్ డైరెక్టర్ శివకుమార్ వెన్నుగోపాల్ అన్నారు. ఇండియాఉడ్ 25 సంవత్సరాల సంభావన, అది మన దేశంలో వేగంగా మారుతున్న వృత్తి పనుల, ఫర్నిచర్ తయారీని ప్రదర్శించేలా మారింది. వృత్తి పనుల పరిశ్రమలో స్వతంత్రత, ఆవిష్కరణలు ప్రోత్సహించడంలో ఇండియాఉడ్ ముందు నిలబడింది. 2025లో ఈ మైల్‌స్టోన్ ఉత్సవాన్ని జరుపుకుంటున్నప్పుడు, మేము ఈ పరిశ్రమల భవిష్యత్తు కోసం అవసరమైన పరిష్కారాలను అందించటానికి, ప్రపంచవ్యాప్తంగా వ్యాపార సహకారాలను ఏర్పరచడానికి మరియు ఈ పరిశ్రమలను పెంచడానికి ప్రతిబద్ధత ప్రకటిస్తున్నామన్నారు. ఇండియాఉడ్ గురించి మరిన్ని వివరాలు, రిజిస్ట్రేషన్, ప్రదర్శన గణన వివరాలు, ఈవెంట్ అప్డేట్స్ కోసం www.indiawood.comను సందర్శించండి.



## ల్యాండ్ కన్వర్షన్‌ను పరిశీలించిన సబ్ కలెక్టర్

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడులో బుధవారం గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా ఆర్టీసీ డిపో ఎదురుగా ఉన్న ల్యాండ్ కన్వర్షన్‌పై పరిశీలించారు. గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా తహసిల్దార్ రామయ్య, మండల సర్వేయర్ శకుంతల, ఆర్ఐ అఖిల్‌లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ల్యాండ్ కన్వర్షన్ సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలిస్తు నాలుగు దిక్కుల జెండాలను చూసి స్థలం సంబంధించిన పూర్తి స్థాయిలో సబ్ కలెక్టర్ తిరిగి చూశారు. ఆయన వెంట వీఆర్వో కాటమ్మ, సర్వేయర్లు శ్రీలత, రెవెన్యూ సిబ్బందితో పాటు ల్యాండ్ కన్వర్షన్ సంబంధించిన నిర్వాహ దారులు కూడా ఉన్నారు.

## ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్‌కు ఉద్యోగ భద్రత కల్పించాలి



**వాకాడు, మేజర్‌న్యూస్:** కాంట్రాక్టు అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తిరుపతి జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం వాకాడులోని ఎమ్మార్వో ఆఫీస్, ఎంపీడీవో ఆఫీస్,గురుకుల పాఠశాల పలు ప్రభుత్వ రంగ సంస్థలను జిల్లా ప్రధాన కార్యదర్శి పనబాక హేమంత్ సందర్శించి అక్కడ ఉన్నటువంటి అధికారులకు అసోసియేషన్ క్యాలెండర్ అందజేసి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సిబ్బందికి తగు న్యాయం జరిగేలా వారి సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోవాలని వారిని కోరడం జరిగింది, తరువాత కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలను స్వీకరించడం జరిగింది, తర్వాత ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మీద కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని ఏజెన్సీ రద్దు చేసి ఏజెన్సీలో ఉన్న వారిని కూడా ఆప్కాసులో కలుపుతారని, ఆప్కాసులో ఉన్న వారికి మినిమం టైమ్స్‌కి అమలు చేస్తారని ఉద్యోగ భద్రత కల్పిస్తారని ఆశగా ఎదురు చూస్తున్న తరుణంలో, గతవారం జరిగిన మంత్రి మండలి సమావేశంలో ఆప్కాసు ఎత్తేయాలని, ఏజెన్సీల ద్వారా రిక్రూట్మెంట్ చేయాలని మంత్రి మండలి తీసుకున్నట్టు వస్తున్న వార్తల వలన రాష్ట్రంలో ఉన్నటువంటి ఆప్కాసు సిబ్బంది మరియు ఏజెన్సీలో ఉన్నటువంటి ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఆందోళనలో ఉన్నారని, ఒకవేళ ప్రభుత్వం ఆప్కాసును ఎత్తివేయాలని నిర్ణయం తీసుకుంటే, అంతకంటే మెరుగైన వ్యవస్థను తీసుకువచ్చి,ఉద్యోగ భద్రత కల్పించి, మినిమం టైం స్కేల్ అమలు చేయాలని, ఆప్కాసు మరియు ఏజెన్సీలో ఉన్నటువంటి సిబ్బందిని ఆయా ప్రభుత్వ సంస్థలకే అప్పగించాలని అలాంటి ప్రభుత్వ నిర్ణయం తమ యూనియన్ స్వాగతిస్తుందని, ఈ కూటమి ప్రభుత్వం కాంట్రాక్టు మరియు ఔట్సోర్సింగ్ సిబ్బందికి తగు న్యాయం చేస్తుందని ఎంతో ఆశతో ఉన్నారని వారు అన్నారు, ఈ కార్యక్రమంలో వారి వెంట దేవా, ఇంద్ర ప్రసన్న, కామతం కస్తూరయ్య, రాజకుమారి, దావీదు, సుబ్బయ్య, నాగరాజు ఉన్నారు.

**CHANGE OF NAME**

I, RAJASEKHAR VEERASWAMY (Old Name), Resident of 3-2-165, Raghavaiahpeta, Sullurupeta, Tirupati Dt, Andhrapradesh-524121, here by declare that I have changed my name as RAJASEKHAR VENATI (New Name) S/o Veeraswamy

## శ్రీ వెంకయ్యస్వామి మందిరం ముఖద్వారం నిర్మాణానికి ఎమ్మెల్యే శంఖుస్థాపన

**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** పట్టణంలోని కోళ్లమిట్టప్రాంతంలో బుధవారం జరిగిన శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి ధ్యాన మందిరం ముఖద్వారం నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ దంపతులు పాల్గొన్నారు, ఎమ్మెల్యే దంపతులు ముందుగా వెంకయ్య స్వామి ఆలయానికి వెళ్లి స్వామి వారిని దర్శించి పూజలు చేశారు. అనంతరం జరిగిన శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖద్వారం నిర్మాణంకు టిడిపి అధికార ప్రతినిధి తిరుమూరు సుధాకర్ రెడ్డి పది వేల రూపాయిలు అలాగే పట్టణ టిడిపి అధ్యక్షుడు ఆకుతోట రమేష్ మరో పది వేల రూపాయిలు విరాళాన్ని ఎమ్మెల్యే దంపతులు చేతులు మీదుగా వెంకయ్య స్వామి ఆలయం నిర్వాహకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు చిట్టేటి పెరుమాళ్, మేడా సాయి, కుదిరి పెంచలయ్య, కొండల్ రావు, కొమరంజేరి శ్రీధర్, చెంగయ్య తదితరులు పాల్గొన్నారు.



# నగరంలో వేగంగా రోడ్ల అభివృద్ధి పనులు

**- ఎమ్మెల్యే గురజాల చొరవతో చిత్తూరు ఫారెస్ట్ రోడ్డుకు మోక్షం**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** చిత్తూరు నగరంలో రోడ్ల అభివృద్ధి వేగం పుంజుకుంది. గడిచిన ఐదేళ్లు కనీసం మరమ్మతులకు నోచుకోక.. గుంతలమయమై ప్రజలకు నరకయాత్ర చూపించిన నగర రోడ్లు.. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చొరవతో అభివృద్ధి చెందుతున్నాయి. ఇప్పటికే నగరంలో చాలావరకు రోడ్లపై గుంతల పూడ్చి ప్రయాణానికి అనువుగా మార్చ గా కొత్తగా రోడ్ల నిర్మాణాన్ని ప్రారంభించారు. నగరంలో అత్యంత కీలకమైన ఫారెస్ట్ రోడ్డు అభివృద్ధి పనులు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ కృషితో ప్రారంభమైంది. ఇరుకైన, గుంతలమయమైన ఫారెస్ట్ రోడ్డు విస్తరణ, అభివృద్ధిని గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. ప్రమాదాలు చోటు చేసుకోవడం, ప్రజల ప్రాణాలు పోతుండడంతో.. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఎమ్మెల్యే ఫారెస్ట్ రోడ్డు అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించారు. పరిస్థితిని జిల్లా కలెక్టర్ వారి దృష్టికి తీసుకెళ్లారు. రోడ్డు విస్తరణ, అభివృద్ధి చేయాల్సిన ఆవశ్యకతను వివరించి నిధులు మంజూరు చేయించారు. నగరపాలక సంస్థ, ఆర్ అండ్ బీ శాఖల సమన్వయంతో రోడ్డు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ప్రస్తుతం వేలూరు రోడ్డు పీవీకేఎన్ కళాశాల నుండి మ్యాంగో భవన్ వరకు సుమారు కోటి రూపాయలతో రోడ్డు విస్తరణ, అభివృద్ధి చేసే పనులు వేగంగా జరుగుతున్నాయి. గతంలో ఉన్న మరింతగా విస్తరించి తారు రోడ్డు వేస్తున్నారు. మిగిలిన రోడ్డును ఆర్ అండ్ బి ఆధ్వర్యంలో అభివృద్ధి చేయనున్నారు. నగరంలో రోడ్ల పరిస్థితి చాలా వరకు మెరుగైందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.





## వైభవంగా త్రిశూల స్థానం

**– ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో బుధవారం త్రిశూల స్థానం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి శ్రీ కాళహస్తి నియోజకవర్గం నుండి భక్తులు విశేషంగా తరలివచ్చారు. మహా శివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలు మొదటగా వచ్చే ఉత్సవం త్రిశూల చక్ర స్నానంతో ఉత్సవాలు ప్రారంభించడం ఆనవాయితీ. ఈ సందర్భంగా ఈ ఏడాది మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించాలన్న శ్రీకాళహస్తి ఎమ్మెల్యే వెంకట సుధీర్ రెడ్డి. ఈఓ టి బాపిరెడ్డి ఆదేశాలతో చక్కటి ఏర్పాట్లు చేపట్టారు. బుధవారం ఉదయం 9 గంటలకు స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు అనంతరం అలంకార మండపంలో ప్రత్యేక మంత్ర ఉత్సవాలు నడుమ స్వామి అమ్మవార్లను దేదివ్యంగా అలంకరించి అలంకార మండపం నుంచి స్వర్ణ ముఖి నది వద్దకు తీసుకువచ్చి ప్రధాన అర్చకులు స్వామినాథన్ ఆధ్వర్యంలో అర్చక స్వాములు స్వర్ణ ముఖి నది ఏటి ఉత్సవం విశిష్టతను వివరిస్తూ స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి. తెలుగుదేశం పార్టీ మహిళా నాయకులు. తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు



పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళ భక్తులు త్రిశూల స్థానం కోసం భక్తులు అధిక సంఖ్యలో విచ్చేశారు. ఈ సందర్భంగా త్రిశూల స్థానం అనంతరం స్వామి అమ్మవారి ఉత్సవ మూర్తులు వాహనాలు మండపానికి చేరుకొని ప్రత్యేక అలంకరణలు మేళతాళాలు మంగళ వాయిద్యాలు నడుమ, మొదటగా వినాయకుడు, సుబ్రహ్మణ్య స్వామి, చండికేశ్వరుడు పైలట్ లా ముందు వెళుతుండగా స్వామివారు నంది వాహనంపై, అమ్మవారు సింహ వాహనంపై భక్త జనానికి దర్శన భాగ్యం కల్పించారు. అడుగడుగునా స్థానికులు హారతులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి రిషితా రెడ్డి, ఈ ఓ టి బాపిరెడ్డి, సంబంధం గురుకుల్, అర్ధగిరి స్వామి, ఏఈఓలు, కృష్ణారెడ్డి, లోకేష్ రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శన్ నాయుడు, పర్యవేక్షణ దారులు హరి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.







## సీఎంఆర్ఎఫ్ చెక్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని తనపల్లి రఘునాథ్ రిసార్ట్స్‌లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో చంద్రగిరి మండల పరిధిలోని గంగుడుపల్లి గ్రామానికి చెందిన సి.ధర్మరెడ్డికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 62,000 వేళ రూపాయల చెక్కును సి. ధర్మరెడ్డి కుటుంబ సభ్యులకు అందించిన ఎమ్మెల్యే పులివర్తి నాని



కష్టకాలంలో మా కు టుంబాన్ని అదుకున్న సీఎం నారా చంద్రబాబునాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే పులివర్తి నానికి ప్రత్యేక ధన్యవాదాలను ధర్మారెడ్డి కుటుంబ సభ్యులు తెలియజేశారు.

## మునీంద్ర కుటుంబానికి ఆర్థిక సహాయం - బొజ్జల రిషిత రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలో రెరడవ వార్డులో కాపురం ఉంటున్న దొడ్ల మునేంద్ర కుటుంబానికి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి చేతుల మీదగా ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ సహాయంతో పాటు తన కుటుంబంలో ఉన్నటువంటి వారికి ఉద్యోగ అవకాశంతో పాటు తన కుటుంబాన్ని ఆదుకోవడంలో బొజ్జల కుటుంబం ముందుంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చెంచయ్య నాయుడు, మిన్నల రవి, టిడిపి మహిళా సంఘం నాయకులు, సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య, జై భీమ్ ఆర్మీ వ్యవస్థాపకులు పులి శ్రీకాంత్, పట్టణ కార్యదర్శి రోడ్డ గోపి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీవారి సుప్రభాత సేవలో ప్రశాంత్ కిషోర్

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ప్రముఖ రాజకీయ వేత ప్రశాంత్ కిషోర్ దర్శించుకున్నారు. బుధవారం ఉదయం సుప్రభాత సేవలో స్వామి వారి దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండలంలో వేద పండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.



# వేడుకగా శ్రీ రామకృష్ణ తీర్థ ముక్కోటి

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శేషాచల అడవుల్లోని పుణ్యతీర్థాల్లో ఒకటైన శ్రీ రామకృష్ణతీర్థ ముక్కోటి బుధవారం వేడుకగా జరిగింది. ప్రతిఏటా మాఘ మాసంలో పౌర్ణమినాడు శ్రీరామకృష్ణ తీర్థ ముక్కోటి నిర్వహించడం ఆనవాయితీ. శ్రీరామకృష్ణ మహర్షి తపోబలంతో ఈ పుణ్యతీర్థాన్ని సృష్టించినట్టు పురాణాల ద్వారా తెలుస్తోంది. శ్రీవారి ఆలయం నుంచి అర్చక సిబ్బంది మంత్రోచ్ఛారణ చేసుకుంటూ ఊరేగింపుగా బయలుదేరి ఉదయం 11 గంటలకు శ్రీ రామకృష్ణ తీర్థానికి చేరుకున్నారు. అక్కడ కొలువై ఉన్న శ్రీరామచంద్రమూర్తి, శ్రీకృష్ణభగవానుల విగ్రహాలకు పాలు, పెరుగు, చందనం తదితర సుగంధ ద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు. ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. రామకృష్ణ తీర్థానికి వెళ్లే భక్తులకు పాపవినాశనం డ్యామ్ వద్ద పొంగలి, ఉప్మా, సాంబారన్నం, పెరుగన్నం, పులిహోర పొట్లాలు, తాగునీరు, మజ్జిగ ప్యాకెట్లను శ్రీవారి సేవకులు పంపిణీ చేశారు. తీర్థం వద్ద టీటీడీ వైద్య విభాగం ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటుచేసి భక్తులకు మందులు పంపిణీ చేశారు. టీటీడీ ఇంజినీరింగ్, అటవీ విభాగాల ఆధ్వర్యంలో మార్గమధ్యంలో పలుచోట్ల భక్తులకు సౌకర్యవంతంగా ఉండేలా నడకమార్గాలు ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.







## చెంగాళమ్మకు ఘనంగా మాఘ పౌర్ణమి క్షీరాభిషేకం



**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** పట్టణంలో వెలసి ఉన్న శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి ఆలయంలో శ్రీ క్రోది నామ సంవత్సర మాఘ పౌర్ణమి సందర్భముగా అమ్మణ్ణికి ప్రత్యేక క్షిరాభిషేకం చేశారు. ముందుగా అమ్మణ్ణి ఎదుట వేదపండితులు 108 కలిశాలను స్థాపన చేసి పూజలు చేశారు. ఈ పూజల్లో ఆలయ సహాయక కమిషనర్ ప్రసన్న లక్ష్మి, ఉభయదాతలు రాంకుమార్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. పూజలు అనంతరం కలిశాలను చేతపట్టుకొని భక్తులు ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. అనంతరం కళశాలను భక్తులు గర్భాలయంలోని అర్చకులకు అందించడంతో అందులోని క్షీరంతో అమ్మవారికి అభిషేకాలు చేశారు. ఈ అభిషేకాలు భక్తులు కనులారా వీక్షించి తరించారు, అనంతరం పౌర్ణమి చండీయాగం పూజలు జరిపించారు.



## తాగునీటి బోరుకు డ్రిల్లింగ్

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని టికేం పురం పంచాయతీ టీకేయం పురం గ్రామంలో ఏర్పడిన నీటి ఎద్దడిని నివారించడానికి సర్పంచ్ లక్ష్మి ఆధ్వర్యంలో బుధవారం తాగునీటి బోరు డ్రిల్లింగ్ చేశారు. గ్రామంలో ఏర్పడిన నీటి కొరతను నివారించడానికి బోరును వేసినట్లు సర్పంచ్ తెలిపారు. బోరు డ్రిల్లింగ్ తో ఆ గ్రామంలో నీటి కొరతను నివారించవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇసుక మాఫియాను అడ్డుకోవాలి రోడ్డుకెక్కిన మహిళలు



**నగరి, మేజర్ న్యూస్:** నగరి మున్సిపాలిటీ పరిధిలో నున్న సత్రవాడలో ఇసుక మాఫియాకు వ్యతిరేకంగా ఉద్యమించిన ప్రజలు గత కొన్ని నెలలుగా ఇసుక ఆక్రమణకు అవధులు లేకుండా పోయింది. సమీప గ్రామానికి చెందిన ప్రజలు ఇసుక ట్రాక్టర్ వాళ్ళు వెళ్లే స్పీడ్‌కి ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. రాత్రి పగలు తేడా లేకుండా పగటిపూట డంపింగ్ చేసి రాత్రుల్లో తమిళనాడుకు తరలిస్తున్నారు ప్రభుత్వ నిబంధనలు ఏవి పాటించడం లేదు. ఇష్టానుసారంగా ఎవడ్రా మనల్ని ఆపేది అన్న రీతిలో ఇసుకను తరలిస్తున్నారు సమీప గ్రామానికి చెందిన ప్రజలు వెళ్లి అడిగితే వాళ్ల మీద దాడికి పాల్పడుతున్నారు. రోడ్డు రావాలంటే భయపడాల్సిన పరిస్థితి ఈ ఇసుక మాఫియాను అరికట్టి మాకు స్వేచ్ఛ కల్పించాలని రోడ్డు ఎక్కిన ప్రజలు ఇదే విధంగా కొనసాగితే ఈ పోరాటం భారీ ఎత్తున చేస్తాం అని హెచ్చరికలు జారీ చేసిన మహిళలు సంబంధించిన అధికారులు దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## రెండు వైన్ షాపులను అక్కడి నుంచి ఖాళీ చేయించాలి




**నగరి, మేజర్ న్యూస్:** నగరి అంబేద్కర్ సర్కిల్ ఎదురుగా ఉన్న రెండు వైన్ షాపులను అక్కడి నుంచి ఖాళీ చేయించాలని ఎక్సైజ్ సూపర్డెంట్‌కి అర్జీ ఇచ్చిన సిపిఎం చిత్తూరు జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు.



## ఐచర్ వాహనం బోల్తా

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** ఐచర్ వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. ఈచర్ వాహనం వడ్లు బస్తాలను నింపుకొని తిరుపతి నుండి వెదురుకుప్పం వైపు వెళుతుండగా వెదురుకుప్పం పోలీస్ స్టేషన్ సమీపంలో అదుపుతప్పి మంగళవారం రాత్రి బోల్తా పడింది. ఈచర్ వాహన డ్రైవర్ మలుపులో వాహనాన్ని అదుపు చేసే ప్రయత్నంలో వాహనం అదుపుతప్పి బోల్తా పడినట్లు స్థానికులు చెప్పారు. ప్రమాదంలో ఎవరికి ఎటువంటి గాయాలు కాలేదని స్థానికుల వివరించారు.

## ఎంపిడిఓ కార్యాలయంలో కాలిన పరికరాలను పరిశీలించిన అధికారులు



**ఐరాల మేజర్‌న్యూస్:** ఈనెల 10 వతేది సోమవారం సాయంత్రం మండల పరిషత్ కార్యాలయ, మండల తహశీల్ధార్ కార్యాలయాల్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా కాలిపోయిన ఫ్యాన్లు,కంప్యూటర్లు విద్యుత్ మీటర్లు వంటి పరికరాలను ఎంపిడిఓ ఆఫీసులో బుధవారం ఉదయం 11 30 గంటలకు చిత్తూరు, జిల్లా ప్రజా పరిషత్ సి ఈఓ రవికుమార్ నాయుడు, డివిజనల్ డెవలప్మెంట్ అధికారి చిత్తూరు రవికుమార్ లు సందర్శించి పరిశీలించినారు. ఈసందర్భంగా వారు వెంటనే అవసరమైన రిపేర్లు చేయించి ప్రజలకు అందుబాటులో ఉండవలసినదిగా సూచించినారు. రికార్డులను జాగ్రత్తగా కాపాడాలని, రిపేర్ల కొరకు అవసరమైన నిధులను విడుదల చేస్తామని తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఐరాల ఎంపిడిఓ ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అన్ని సర్వేలు సకాలంలో పూర్తి చేయాలి

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం నిర్దేశించిన అన్ని సర్వేలను సకాలంలో పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారి వెంకట శేషయ్య పేర్కొన్నారు. పెద్దపంజాణి మండల ప్రత్యేక అధికారి వి.వెంకటశేషయ్య స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో నిర్వహించిన కార్యక్రమంలో అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు ఆధార్ సర్టిఫికెట్లు, జనన ధ్రువీకరణ పత్రాలు, ఆన్లైన్లో



నమోదు చేయించాలన్నారు. గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వాహణ పనులు నిరంతరం చేపట్టాలని, సచివాలయ సిబ్బంది సమయపాలన పాటిస్తూ ఉదయం సాయంత్రం తప్పనిసరిగాఅటెండెన్స్ నమోదు చేయాలన్నారు.ప్రతి సోమవారం పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం వీడియో కాన్ఫరెన్స్ కు అందరు మండల స్థాయి అధికారులు ఉదయం తొమ్మిది గంటలకు హాజరు కావాలని తెలిపారు. అన్ని గ్రామ పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయి పర్యటన చేయాలని,త్రాగునీటి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని పారిశుద్ధ్యం నిర్వహణ కార్యక్రమాలను నిరంతరం చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలాజీ, పంచాయతీ విస్తరణ అధికారి శారదా దేవి, డిప్యూటీ తాసిల్దార్ రమేష్ బాబు, మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ నందిని, డాక్టర్ లికిత, ఏఎస్ఐ బి.చంద్రబాబు ఇతర మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఐఐటి జెఇఇ మెయిన్స్ ఫలితాల్లో అమరావతి అకాడమీ విద్యార్థుల ప్రతిభ



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్ టి ఎ) మంగళవారం విడుదల చేసిన జెఈ ఈ మెయిన్స్ 2025 ఫలితాలలో తిరుపతిలోని అమరావతి ఐఐటి అకాడమీ (కృష్ణారెడ్డి బివికే గ్రూప్) లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు బి.అరుణ్ కుమార్ రెడ్డి 99.938, వి కేయూస్ సాయి 99.42,వై మనీష్ 98.98,కె సాయి సంతోష్ 98.50,జే లక్ష్మీ మాధురి 97.54,టి వంశీకృష్ణ 97.54, శ్రీ కీర్తన రెడ్డి 97.46,టి మానస్ కుమార్ 97.46, వి.కార్తిక్ శివ తేజ 97.23, జి.లాశ్య 97.03 పరసెంటైల్ సాధించారు.జాతీయస్థాయిలో 95 శాతం పైగా 50 మంది విద్యార్థులు పరసెంటైల్ సాధించారని100 మందికి పైగా విద్యార్థినీ, విద్యార్థులు 90 శాతం సాధించారని చైర్మెన్ బి వి కృష్ణారెడ్డి తెలిపారు. అదేవిధంగా ఇంత ఉన్నత స్థానం సాధించడం ఎంత ముదావహం అని ఈ విజయాలు సాధించడానికి దోహదపడిన అధ్యాపకులను, అధ్యాపకేతర సిబ్బందికి,విద్యార్థుల తల్లిదండ్రులకు కళాశాల చైర్మన్ బివి కృష్ణారెడ్డి,వైస్ చైర్మన్ ఆర్ పార్థివ్ రెడ్డి అభినందనలు తెలిపారు.

## రాస్ వృద్ధాశ్రమంలో అన్నదానం



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం చెందిన స్పందన జన్మదిన సందర్భంగా వారి తల్లిదండ్రులు ఫిజికల్ డైరెక్టర్లు గంగాధరం, రూప, వారి ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం, వృద్ధుల మధ్యలో చిన్నారి స్పందన కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సొంత భూమి కలిగిన ప్రతి రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** సొంత పొలం కలిగిన ప్రతి రైతు విశిష్ట గుర్తింపు కొరకు రైతు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి అని తెలియచేయడం జరిగినది. రైతులు వ్యవసాయ శాఖ అధికారి హేమలత మాట్లాడుతూ ద్వారా అమలు చేసే అన్ని పథకాలను పొందాలి అంటే రైతులు రిజిస్ట్రేషన్ తప్పనిసరి అన్నారు. పంట నమోదు చేసుకున్న ప్రతి రైతు ఈ కేవైసి చేసుకొని లబ్ది పొందాలి అన్నారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు, వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేసే ప్రతి పథకం లబ్ది పొందాలి అంటే రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకొని విశిష్ట గుర్తింపు సంఖ్య పొందాలి అన్నారు.సొంత భూమి కలిగిన ప్రతి రైతు ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. రైతుకు ఎన్ని గ్రామాల్లో పొలం ఉన్న ఎక్కడో, ఒక చోట మాత్రమే రిజిస్ట్రేషన్ చేసుకుంటే సరిపోతుంది అన్నారు. సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## నేడు పెద్దిరెడ్డి పుంగనూరు పర్యటన

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గురువారం ఉదయం మండలంలోని నెక్కుంది పంచాయతీ అలసాపురంలోని నల్ల గంగమ్మ ఆలయం నందు పూజా కార్యక్రమంలో పాల్గొంటారు. అలాగే ఆరడిగుంట పంచాయతీ కురపల్లిలోని మసమ్మ జాతరలో పాల్గొంటారు.

## నెట్ సెంటర్లో అధిక ఫీజు వసూలు చేస్తే కఠిన చర్యలు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని ఉన్న నెట్ సెంటర్, మీ సేవలలో వివిధ కార్పొరేషన్ సంబంధించి లోన్లు దరఖాస్తు చేసుకుంటే అధికంగా ఫీజు వసూలు చేస్తున్నారని ఎంపీడీవో చంద్రమౌళి మీ- సేవా, నెట్ సెంటర్ల నందు సిబ్బందితో సమావేశాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీసేవ నెట్ సెంటర్లలో ఫీజులు అధికంగా వసూలు చేస్తున్నారని వచ్చిన ఫిర్యాదు మేరకు, నిర్వాహకులను మండల కార్యాలయం నందు సమావేశపరచి కార్పొరేషన్, మైనారిటీ లోన్ల ఆన్ లైన్ దరఖాస్తులకు, ఇతర పౌర సేవలకు సంబంధించిన ధ్రువ పత్రాలకు వచ్చేవారి నుండి అధికంగా ఫీజులు వసూలు చేయరాదని, ప్రభుత్వము నిర్దేశించున మేరకు మాత్రమే ఫీజు రుసుంను వసూలు చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం 161 సేవలు వాట్సాప్ ద్వారా సర్టిఫికెట్ పొందాలని ప్రభుత్వం ప్రచారం చేస్తుంటే అధికారులు మాత్రం ఈ విషయాన్ని పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా మండల స్థాయి అధికారులు స్పందించి ప్రభుత్వం అందించే సేవలు సచివాలయాల్లో పొందే విధంగా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## బీసీ కార్పొరేషన్ లోన్‌లకు గడువు పొడిగింపు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని నిరుద్యోగ యువతీ యువకులకు బీసీ కార్పొరేషన్ ద్వారా లోన్‌కు సంబంధించి 15 వరకు గడువు పొడిగించినట్లు ఎంపీడీవో చంద్రమౌళి తెలిపారు.

## ఐఐటి, జెఈఈ మెయిన్స్ ఫలితాల్లో విజయం విద్యార్థుల ప్రతిభ

**- విజయ విద్యాసంస్థల అధినేత తేజోమూర్తి**



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** బుధవారం విడుదలైన ఐఐటిజెఈఈ మెయిన్స్ ఫలితాలలో విజయం కళాశాల విద్యార్థుల ఉత్తమ ప్రతిభ కనబరి చారని విజయం విద్యాసంస్థల అధినేత తేజోమూర్తి ఒక ప్రకటనలో తెలియజేశారు. విజయం విద్యార్థులు జె. గగన సాయి 92 శాతం, కె. పవన్ సాయి 85 శాతం ఫలితాలు సాధించగా, మరో 10 మంది విద్యార్థులు 80 శాతంకి పైగా ఫలితాన్ని సాధించారని తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆయన అభినందిస్తూ రాబోవు పోటీ పరీక్షలనందు మరింత మెరుగైన ఫలితాలను సాధించాలని తెలియజేశారు.

## సామాజిక సేవా కార్యకర్త కుమార్తె పుట్టినరోజు వేడుకలు



**పెద్దపంజాణి మేజర్‌న్యూస్ :** తనకూతురు పుట్టినరోజు సందర్భంగా అన్నదానం కార్యక్రమాన్ని బుధవారం మండల పరిధిలోని కోగిలేరు ఎస్టీ కాలనీలో కల్లుపల్లి గ్రామానికి చెందిన దళిత నాయకుడు జిల్లా సామాజిక సేవ కార్యకర్త కే. చిన్న కుమార్తె కార్తికేయని పుట్టినరోజు సందర్భంగా చలమంగళం సామాజిక సేవా కార్యకర్తలు అమర్, నారాయణ బాబు, ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జలకన్టేశ్వర ఆలయం చైర్మన్ వెంకట్ రెడ్డి, సుబ్రహ్మణ్యం, రవి, వెంకటరెడ్డి, శేషు,తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురు అంతరాష్ట్ర దోపిడీ దొంగల అరెస్టు

**- సుమారు 25 లక్షల రూపాయల విలువైన బంగారు ఆభరణములు (277 గ్రాములు), ఒక కారు (05 లక్షల విలువ) స్వాధీనం**
**- ఇంటికి తాళం వేసి ఉన్న ఇండ్లపై రక్కీ చేసుకొని రాత్రి వేళల్లో ఇంటిలోకి వెళ్ళి దొంగతనములు చేసే దొంగలు అరెస్టు**
**- నేరాలను అదుపుచేయడానికి ప్రత్యేక శ్రద్ధ**
**- జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు**

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** తిరుపతి జిల్లా పోలీస్ కార్యాలయం నందు జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు, ఐపిఎస్., బుధవారం నాడు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి అంతర్ రాష్ట్ర దోపిడీ దొంగల అరెస్టు కేసు వివరాలను వెల్లడించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 18-01-2025 తేదీ ఉదయం 12.30 నుండి 23-01-2025వ తేదీ 04.20 %గావీ% గంటల సమయంలో .1-54, తిరుమల నగర్, శెట్టిపల్లి పంచాయతి, తిరుపతి రూరల్ మండలం వద్ద ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో రాత్రి వేళ ముందుగా వేసుకున్న పథకంలో బాగముగా ఇంటిలోకి వెళ్ళి బీరువా, ఆలమర లలో ఉన్న బంగారు నగలు, డబ్బులు దొంగిలించుకుని దొంగలు అక్కడి నుండి పారిపోయినారని తిరుచానూరు పోలీస్ స్టేషన్ పరిదిలో గల .1-54, తిరుమల నగర్, శెట్టిపల్లి పంచాయతి, తిరుపతి రూరల్ మండలం నందు కాపురం ఉంటున్న ఎస్.వి. రవి, -66, వరదాచారి అనునతను ఫిర్యాదు చేయగా, తిరుచానూరు పోలీస్ స్టేషన్ నందు 19/2025 ఖ/ం 331 (4), 305, క్రింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడమైనదని అన్నారు. జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు, ఐ.పి.యస్ ఆదేశాల మేరకు తిరుపతి అడిషనల్ ఎస్పీ నాగభూషణం రావు పర్యవేక్షణలో, చంద్రగిరి, డిఎస్పి, ప్రసాద్ ఇన్స్పెక్టర్ సునీల్ కుమార్‌లు అరుణ, జగన్నాధ రెడ్డి, సాయినాథ్ చౌదరి తో తిరుచానూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది బృందాలుగా ఏర్పడి, పాత నేరస్తుల గురించి విచారించి, వారి యొక్క కదలికల పైన నిఘా పెట్టి, బుధవారం మధ్యాహ్నం 12.30 గంటలకు తిరుపతి-కరకంబాడి రోడ్, మంగళం ఆఫీస్ వద్ద పై కనబరిచిన నేరాలు చేయడానికి అలవాటు పడిన అంతర్ రాష్ట్ర ముద్దాయిలను అదుపులోకి తీసుకొని వారి నుండి సుమారు 20 లక్షల రూపాయల విలువైన 277 గ్రాముల బంగారు ఆభరణములు, సుమారు 40,000/- రూపాయల విలువైన 550 గ్రాముల వెండి ఆభరణములు, AP09-BC 0009 నెంబర్ గల ఒక కారును స్వాదినం చేసుకోవడం జరిగిందన్నారు. ముద్దాయిలు 1) గుంజపోగు సుధాకర్ ఏ సాయి కాక ఏ డేంజర్ ఏ అంథోని, 2) పిల్లే శేఖర్ ఏ గిరి, 3) గాజులపల్లి శ్రీనివాసులు రెడ్డి లు కలసి చెడు అలవాట్లుకు అలవాటు పడి, యుక్త వయసు నుండి దొంగతనలు చేయడం మొదలుపెట్టినారు. ఆ క్రమంలో వీరు రాత్రి సమయంలో దొంగతనములు చేస్తూ అలాగే ఒక గ్రూప్ గా ఏర్పడి తిరుచానూరు, తిరుపతి, చంద్రగిరి, తిరుపతి రూరల్ కాలనీలలో తిరుగుతూ రాత్రి సమయంలో ఇంటికి తాళం వేసి ఉన్న ఇండ్లకు తాళాలు పగలగొట్టి ఇంటిలోకి వెళ్ళి ఇంట్లో ఉన్న విలువైన బంగారు, వెండి వస్తువులను, నగదు దొంగిలిస్తారు, దొంగిలించిన సొత్తులతో విలాసవంతమైన జీవితము గడుపుతున్నారు. వీరిపై హైదరాబాద్ లోని పలు పోలీస్ స్టేషన్ లలో కేసులు నమోదు కాగా చాలా కేసులలో జైలుకు కూడా వెళ్ళినారు. వీరిపై తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో పలు కేసులు ఉన్నవి. ముద్దాయిలు దొంగతనములు చేయడానికి ఉదయం సమయంలో ఆయా ప్రాంతాలలో తిరిగి ఇంటికి తాళం వేసి ఉన్న ఇండ్లపై రక్కీ చేసుకొని రాత్రి వేళల్లో ఇంటిలోకి వెళ్ళి దొంగతనములు చేస్తారని తెలిపారు.

అరెస్ట్ కాబడిన ముద్దాయిలు...

1) గుంజపోగు సుధాకర్ ఏ సాయి కాక ఏ డేంజర్ ఏ అంథోని, తండ్రి రాజు, వయస్సు. 34 సం.లు., మెహిదీపట్నం, హైదరాబాద్, తెలంగాణా రాష్ట్రం (ఇతని పై సుమారు 100 కు పైగా దొంగతనం కేసులు ఉన్నవి) 2) పిల్లే శేఖర్ ఏ శేఖర్ యాదవ్ ఏ గిరి, వయస్సు. 42 సం.లు.,రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్, తెలంగాణా రాష్ట్రం. ( ఇతనిపై సుమారు 160 కు పైగా దొంగతనం కేసులు ఉన్నవి) 3) గాజులపల్లి శ్రీనివాసులు రెడ్డి, ఏ శ్రీను, వయస్సు. 23 సం.లు., గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. ( ఇతనిపై ఒక హత్య కేసు, ఒక బ్రోతలింగ్ కేసు, మరియు పై ఇద్దరితో కలిసి చేసిన 04 రాత్రి దొంగతనం కేసులు ఉన్నవి)

పై కేసులులో ముద్దాయిలుగా ఉన్న 1) గుంజపోగు సుధాకర్ ఏ సాయి కాక ఏ డేంజర్ ఏ అంథోని, 2) పిల్లే శేఖర్ ఏ శేఖర్ యాదవ్ ఏ గిరి, 3) గాజులపల్లి శ్రీనివాసులు రెడ్డి, ఏ శ్రీను లను బుధవారం రిమాండ్ నిమిత్తం పంపబడమైనది. ఈ కేసులో ప్రతిభ కనబరిచిన తిరుచానూరు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సునీల్ కుమార్ యస్.ఐ లు అరుణ, జగన్నాధ రెడ్డి, సాయినాథ్ చౌదరి, క్రైమ్ పార్టీ సిబ్బంది పి.సి లు ప్రభాకర్, ప్రసాద్‌లను జిల్లా ఎస్పీ అభినందించి వారికి నగదు రివార్డ్ లు ఇవ్వడము జరిగింది. ఈ కార్యక్రమంలో బి హేమంత్ ట్రైన్ ఐపీఎస్ , అదనపు ఎస్పీ నాగభూషణరావు క్రైమ్స్, ప్రసాద్ డీఎస్పీచంద్రగిరి, సునీల్ సీఐ, సాయినాథ్ ఎస్సై సిబ్బంది పాల్గొన్నారు.




## పాలిటెక్నికల్ కళాశాలను సందర్శించిన రాష్ట్ర సాంకేతిక విద్యా కమిటీ బృందం

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** సత్యవేడు ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలను రాష్ట్ర సాంకేతిక ఉన్నత విద్యా కమిటీ బృందం బుధవారం సందర్శించారు. కళాశాలలో ఎలక్ట్రికల్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ బ్రాంచ్ ఎన్బిఏకు వెళ్తున్న నేపథ్యంలో సాంకేతిక విద్య బోర్డు సభ్యులు కళాశాలలో వివిధ విభాగాలను పరిశీలించారు. ఈ క్రమంలో రాష్ట్ర సాంకేతిక



ఉన్నత విద్యా కమిటీ బృందం డాక్టర్ విజయ భాస్కర్, డాక్టర్ సుబ్బారెడ్డి తదితరులు కళాశాలను సందర్శించి ఎలక్ట్రికల్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ బ్రాంచ్‌కి సంబంధించిన విద్యార్థుల సామ ర్థ్యాలను, ల్యాబ్ వసతులను పరిశీలించడంతోపాటు కొన్ని సలహాలు సూచనలు ఇచ్చారు. జాతీ య విద్యా ప్రమాణాలకు అనుగుణంగా ల్యాబ్ను అభివృద్ధి చేయాలని ఈ సందర్భంగా కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ రిజ్వాన్ ఆర్తరకు సూచించారు. మళ్లీ మార్చి నెలాఖరులో రెండో విడత పర్య టన ఉంటుందని బృందం స్పష్టం చేసింది. ఈ కార్యక్రమంలో ఎన్బిఏ కళాశాల కోఆర్డినేటర్ ప్రకాష్ నారాయణ, కళాశాల అధ్యాపకులు భరత్,ప్రభాకర్, జోత్స్న, రజాకర్ ఉన్నారు.

## భూ సమస్యలు పరిష్కరించాలి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం వ్యవసాయ కార్మిక సంఘం సమావేశం మణి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు తులసి రాజన్. సహాయ కార్యదర్శి ఎం శివకుమార్. మండల కార్యదర్శి రుద్రపాక శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడుస్తున్న ఈనాటికి బీడీ కాలనీ ఎస్సీ. ఎస్టీ. బీసీ మైనార్టీలకు ఇళ్ల స్థలాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి లోకేష్ నాయుడు ఎన్నికలలో ఇచ్చిన అమీలను అమలు చేయాలని కోరారు. కోనేరు రంగారావు సిపాసు మేరకు ప్రతి కుటుంబానికి రెండు ఎకరాలు సాగు భూమి ఇవ్వాలని ఆదేలు ఇచ్చిన అవి బుట్ట దాఖలు చేశారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాలకులు ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. అనంతరం ఇంటి స్థలాలు పోరాట కమిటీ గ్రామ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమంలో మండల నాయకులు మాసారపు నరసింహారావు. గ్రామ కమిటీ నెంబర్లు పరశురామయ్య. జయంతి. అమ్ములు. లక్ష్మీ. వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.




## ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు

**రొంపిచెర్ల మేజర్‌న్యూస్:** ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు సాధ్యమని ఏడీఏ శివశంకర్ రెడ్డి, మండల వ్యవసాయ శాఖ అధికారిని సుధారాణి తెలిపారు. బుధవారం మండలంలోని




జాండ్లవారి పల్లి లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు శ్రీహరి పొలం లో ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగు చేసిన వేరుశెనగ పంటను పరిశీలించారు. మామిడి తోటలో ప్రకృతి వ్యవసాయంతో అంతర పంటగా సాగు చేస్తున్న వేరుశెనగ పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా పంటలను సాగు చేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చు అన్నారు. అలాగే కృత్రిమ ఎరువులను వాడి సాగుచేసిన పంటలకు అధిక గిరాకీ ఉందన్నారు. అలాగే పంట సాగుకు తక్కువ ఖర్చు అవుతుందని, అధిక లాభాలు కూడా పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం ఎంటీ రమేష్, వ్యవసాయ శాఖ సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వై కోటేశ్వర బాబు జన్మదిన వేడుకలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వైట్ కోటీశ్వర్ బాబు జన్మదినం సందర్భంగా పట్టణంలో సుమారు 20 ప్రాంతాలలో



అన్నదాన కార్యక్రమాలు. బట్టలు పంపిణీ. ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పాలు పంపిణీ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీకాళహస్తి పట్టణం ఏరియా హాస్పిటల్ శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, విశాలాంధ్ర దినపత్రిక నియోజకవర్గ ఇన్చార్జ్ కోటేశ్వరరావు జన్మదినం సందర్భంగా ఆసుపత్రిలో ప్రసూతి వార్డు (కాన్పుల వార్డ్) లో పాత్రికేయులు ఆసుపత్రి ఆర్ ఎం ఓ మధు సమక్షంలో గర్భిణీలు, బాలింతలకు బ్రెడ్లు బిస్కెట్లు పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. కార్యక్రమ అనంతరం కోటేశ్వరరావు యొక్క మిత్రులు శ్రేయోభిలాషులు మాట్లాడుతూ. సుగుణశీలి సేవా తత్పరుడు అయినటువంటి కోటేశ్వరరావుకు శ్రీకాళహస్తీశ్వర స్వామి, జ్ఞాన ప్రసన్నాంబికదేవి యొక్క ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, వారు మనస్ఫూర్తిగా ఆదిదంపతులను కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయ మిత్రులు గంధం చంద్రశేఖర్, ముని చంద్ర, శివకుమార్, ఏరియా ఆసుపత్రి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చిన నగిరి డిఎస్పి

**: కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మండలం కేంద్రంలో ఉన్న సర్కిల్ కార్యాలయంలో రౌడీ షీటర్లకు సంబంధించి కౌన్సిలింగ్ను నగిరి డిఎస్పి మహమ్మద్ సయ్యద్ అజీజ్ ఇచ్చారు. ఈ సందర్భంగా కార్వేటి నగరం సర్కిల్



పరిధిలో ఉన్న ఎస్ఆర్ పురం, కార్వేటి నగరం, వెదురుకుప్పం, పాలసముద్రం మండలానికి చెందిన రౌడీ షీటర్ కు కౌన్సిలింగ్ ఇచ్చారు. రౌడీ షీటర్లు గ్రామీణ ప్రాంతాల్లో ఏదైనా అసాంఘిక కార్యక్రమాలు జరిగితే వెంటనే సమాచారం అందించాలన్నారు. రౌడీ షీటర్లు ఏదైనా ఘర్షణలు జరిగితే వారు అటువంటి స్థలంలో ఉండకూడదు అన్నారు. రౌడీ షీటర్ లో గ్రామంలో గస్తీ నిర్వహించే సమయంలో వారి ఇల్లు దగ్గర ఉండాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. గ్రామీణ ప్రాంతాలు నాటు సారా తయారీలో రౌడీషీటర్ ఉంటే వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ హనుమంతప్ప, ఎస్సైలు రాజ్ కుమార్, సుమన్, వెంకటసుబ్బయ్య సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలు రాజకీయాలకతీతంగా నిర్వహించాలి



**పూతలపట్టు మేజర్‌న్యూస్:** బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు రాజకీయాలకతీతంగా అందరూ కలిసిమెలిసి నిర్వహించాలని డాక్టర్ మునిరత్నం తెలిపారు. ఏప్రిల్ 14న జరిగే అంబేద్కర్ జయంతి ఏర్పాట్లపై బుధవారం అంబేద్కర్ భవనంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మునిరత్నం మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా అంబేద్కర్ ఉత్సవాలను నామమాత్రంగా చేసేవారిమని ఈ ఏడాది ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు ఇతర నాయకులు కలిసి మెలిసి ఐక్యమత్యంతో అంబేద్కర్ జయంతి ఉత్సవాలను నిర్వహించాలని తెలిపారు. అంబేద్కర్ అన్ని కులాలను దృష్టిలో పెట్టుకొని రాజ్యాంగం రాశాడని ప్రతి ఒక్కరు అంబేద్కర్ జయంతి ఉత్సవంలో పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు సర్పంచ్ మాస్లామని. రాష్ట్రపతి అవార్డు గ్రహీత డాక్టర్ జీవరత్నం. చిత్తూరు చూడటౌన్ ప్లానింగ్ ఆఫీసర్ షణ్ముగం. నాయకులు రామమూర్తి. మురుగేష్. జయపాల్. టీచర్ రవీంద్ర. బీటెక్ నాగరాజు. ఉమాపతి. షణ్ముగం. రాజేంద్రయ్య. రమేష్. పురుషోత్తం. వెంకటరమణ. తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే సమస్యలపై భారత రైల్వే బోర్డ్ ఛైర్మన్‌ని కలిసిన తిరుపతి ఎంపీ



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గం లోని రైల్వే సమస్యలు, అభివృద్ధి, సదుపాయాల పెంపుపై తక్షణ చర్యలు తీసుకోవాలని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి భారత రైల్వే బోర్డ్ ఛైర్మన్, సీఈఓ సతీష్ కుమార్‌కి విజ్ఞప్తి చేశారు. ఈ బేటీలో కొన్ని ముఖ్యమైన సమస్యలను ఆయన దృష్టికి తెసుకెళ్లారు. వెందోడు, నాయుడుపేట, సూళ్లూరుపేట స్టేషన్లలో కోవిడ్ సమయం లో కొన్ని రైళ్లకు స్టాపింగ్ తీసివేశారని వాటిని పునరుద్ధరించమని కోరారు. సూళ్లూరుపేట రైల్వే స్టేషన్ తూర్పు వైపు కొత్తగా నిర్మించిన టికెట్ బుకింగ్ కౌంటర్ ప్రారంభమైనప్పటికీ, ఇప్పటి వరకు టికెట్లు జారీ చేయడం ప్రారంభించలేదని, దీనితో ప్రయాణికులకు అసౌకర్యంగా ఉందని ఆయనకి తెలియజేశారు. అదే విదంగా ఫుట్ ఓవర్ బ్రిడ్జ్‌కు లిఫ్ట్ సౌకర్యం కల్పించమని కోరారు. సూళ్లూరుపేట రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న ఎల్.సి160 రైల్వే గేటు వద్ద అండర్‌పాస్ నిర్మాణం సుధీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉందని దీని కారణంగా ట్రాఫిక్ జామ్‌లు, పాదచారులు రైల్వే గేటు ద్వారా ట్రాక్ దాటుతూ ప్రమాదాలకి గురవుతున్నారని ఆయనకి తెలిపారు. ఈ ప్రాజెక్టు ఆక్రమణల కారణంగా ఆలస్యం అవుతుందని, ఈ అండర్ పాస్ త్వరితగతిన పూర్తి చేయవలసినధిగా కోరారు. అలాగే తడ మండలంలోని పెరివేడి వద్ద ఉన్న ఎల్.సి గేట్ నం.41 ఆగి పోయిన అండర్ పాస్ నిర్మాణాన్ని కూడా వేగవంతం చేయాలని కోరారు. ప్రస్తుతం సూళ్లూరుపేట వరకు నడుస్తున్న మెమూ రైలు సర్వీసులను నాయుడుపేట వరకు పొడిగించవలసినదిగా అభ్యర్ధించారు. మరి కొన్ని ముఖ్య ప్రతిపాదనలు అయిన న్యూబాలాజీ రైల్వే డివిజన్, రేణిగుంట-గూడూరు మధ్య మూడో రైల్వేలైను, పూడి-యేర్పేడు మధ్య కొత్త రైల్వే లైన్ ఏర్పాటు పక్రియ వేగవంతం, గూడూరు అంబేద్కర్ నగర్ వద్ద అండర్‌పాస్ విస్తరణ, తిరుపతి-విశాఖపట్నం మధ్య వందేభారత్ స్లీపర్ రైలుసర్వీసు ప్రారంభం, తిరుపతి-వారణాసి -అయోధ్య మధ్య కొత్త రైలు సర్వీసులు, తిరుపతి-నెల్లూరు, కడప మధ్య మెమూ రైలుసర్వీసులు, తిరుపతి-కాట్పాడి రైల్వేలైన్ డబులింగ్ వంటి అంశాలను ఆయనకు వివరించినట్లు ఎంపీ డా.మద్దిల గురుమూర్తి పేర్కొన్నారు. ఈ అభ్యర్థనలకు ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. తిరుపతి పార్లమెంటు పరిధిలో రైల్వే అభివృద్ధి, స్థానిక ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచటంలో కీలకపాత్ర పోషిస్తుందని ఆయన తెలిపారు. ఎంపీ ప్రతిపాదించిన అంశాలను, సమస్యలను సావదానంగా విన్న భారత రైల్వే బోర్డ్ ఛైర్మన్ సానుకూలంగా స్పందించారని ఈ అంశాలను పరిశీలించి తగు చర్యలు తీసుకొంటామని తెలిపారని ఎంపీ తెలియజేశారు.



# జవహర్ నవోదయ విద్యాలయ స్థాపనకు ఎంపీ విజ్ఞప్తి

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గంలో జవహర్ నవోదయ విద్యాలయం ఏర్పాటు అవసరాన్ని గుర్తించిన తిరుపతి ఎంపీ డా.మద్దిల గురుమూర్తి ఈ అంశాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. డిల్లీలోని కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖకు చెందిన పాఠశాల విధ్యా విభాగ కార్యదర్శి, విధ్యా సంస్థలు, శిక్షణ బ్యూరో సంయుక్త కార్యదర్శులను ఎంపీ కలిశారు. జవహర్ నవోదయ విద్యాలయం ఏర్పాటు చేయడం ద్వారా గ్రామీణ, పేదరికంలో ఉన్న విద్యార్థులకు ఉన్నతమైన విద్య అందించడమే కాకుండా, ఇలాంటి విద్యా సంస్థలు దేశ అభివృద్ధిలో కీలకమైనవి అని ఆయన తెలిపారు. తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గం ప్రస్తుతం ఐఐటీ, ఐజర్ తోపాటు పలు ప్రసిద్ధ విశ్వవిద్యాలయాలు ఉన్న విద్యా, పరిశోధనా కేంద్రంగా మారిందని అన్నారు. అయినప్పటికీ, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులో లేదని వారికి వివరించారు. ఈ గ్యాప్‌ను పూరించేందుకు తిరుపతిలో జవహర్ నవోదయ విద్యాలయం ఏర్పడితే, గ్రామీణ విద్యార్థుల కోసం అది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. జనాభా పెరుగుదల, విద్యార్థుల అవసరాలు, ఈ ప్రాంతంలో ఉన్న మెరుగైన విద్యా మౌళిక సదుపాయాలు దృష్టిలో ఉంచుకుని తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గంలో జవహర్ నవోదయ విద్యాలయాన్ని తక్షణమే స్థాపించాలని ఎంపీ మద్దిల గురుమూర్తి విజ్ఞప్తి చేశారు.

# కలియుగంలో నామ సంకీర్తన మోక్ష ప్రదాయని

## టీటీడీ బోర్డు సభ్యులు భానుప్రకాష్ రెడ్డి... అలిపిరి పాదాలమండపం వద్ద ఘనంగా మెట్లపూజ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** శ్రీవారి త్రైమాసిక మెట్లోత్సవ కార్యక్రమం భజన మండళ్ల సభ్యులకు మోక్షానికి అవసరమైన జ్ఞానాన్ని ప్రసాదించే మహత్తరమైన కార్యక్రమని టీటీడీ బోర్డు సభ్యులు భానుప్రకాష్ రెడ్డి అన్నారు. దాస సాహిత్య ప్రాజెక్టు ఆధ్వ ర్యంలో శ్రీవారి త్రైమాసిక మెట్లోత్సవం బుధవారం తెల్లవారు జామున తిరుపతిలోని అలిపిరి పాదాల మండపం వద్ద వైభవంగా జరిగింది. టీటీడీ దాససాహిత్య ప్రాజెక్టు ప్రత్యేకాధికారి పి.ఆర్. ఆనంద టతీర్థాచార్య ముందుగా మెట్లపూజ నిర్వహించి మెట్లోత్సవాన్ని ప్రారంభించారు. భానుప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల వేంకటేశ్వరస్వామి అనుగ్రహంతో ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రమైన తిరుపతిలో శ్రీవారి మెట్లోత్సవం నిర్విఘ్నంగా జరుగుతుందని తెలియజేశారు. మాన వులు జ్ఞాన పూర్వకంగా, శ్రద్ధతో, యోగ్య తానుసారంగా పని చేయాలని, శ్రేయో మార్గమైన ఇలాంటి అంశాలను అలవరు చుకుంటే జీవనం సుఖమయం అవుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు కు చెందిన 3,500 మంది భజన మండళ్ల సభ్యులు పాల్గొన్నారు.





# తిరుమలలో వైభవంగా మాఘ పౌర్ణమి గరుడ సేవ

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి ఆలయంలో బుధ వారం సాయంత్రం మాఘమాస పౌర్ణమి గరుడసేవ వైభ వంగా జరిగింది. రాత్రి 7 నుండి 9గంటల నడుమ సర్వాలంకార భూషితుడైన శ్రీమలయప్ప స్వామివారు గరుడునిపై తిరుమాడ వీధులలో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, అదనపు ఈఓ వెంకయ్య చౌదరి, డిప్యూటీ ఈవో లోకనాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు.





జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116